# తొలి వెలుగు

గురువారం, 05 ఆగస్టు 2021

www.tolivelugu.com

హైదరాబాద్ | తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


## హైదరాబాద్.. ఊపిరి పీల్చుకో



**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 04(తొలి వెలుగు):** వర్షాలు భాగ్యనగరానికి చల్లదనాన్నే కాదు.. స్వచ్ఛమైన గాలిని కూడా అందిస్తున్నాయి.నగరంలో గత నెలలో గాలి నాణ్యతలో గణనీయమైన మెరుగుదల కనిపించిందని తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రజతం పక్కా!



**న్యూఢిల్లీ :** భారత రెజ్లర్ రవికుమార్ దహియా ఒలింపిక్స్ లో భారత్ కు మరో పతకాన్ని ఖాయం చేశాడు. 57 కిలోల విభాగంలో కజకిస్థాన్ రెజ్లర్ నురిస్లామ్‌తో జరిగిన పోటీలో 7–9 తేడాతో విజయం సాధించాడు. ఫైనల్‌కు చేరుకుని భారత్ ఖాతాలో మరో పతకాన్ని చేర్చేశాడు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# 58 కోట్లా?



## జనం సొమ్ము.. సోమేష్ పాలు





- కోర్టు ధిక్కరణ కేసుల కోసం, అంత మొత్తమా?
- సర్కార్ తీరుపై తీవ్రంగా స్పందించిన హైకోర్టు
- నిధుల విడుదలకు నో: మధ్యంతర ఉత్తర్వులు
- సోమేష్‌పై వందలాది కేసులు
- ప్రజాధనం దుర్వినియోగంపై విస్తుపోయిన కోర్టు

**హైదరాబాద్, ఆగస్టు 04(తొలి వెలుగు):**

కేసీఆర్ సర్కార్‌ను హైకోర్టు మరోసారి కడిగి పారేసింది. ప్రజల సొమ్మును ఇష్టానుసారం ఎలా ఖర్చు పెడతారని నిలదీసింది. ట్రెజరీ నిబంధనలను ఉల్లంఘించడంపై చివాట్లు పెట్టింది. తెలం గాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్ కుమార్‌పై నమోదైన కోర్టు ధిక్కరణ కేసుల విచారణ ఖర్చుల కోసం ప్రభుత్వ నిధులను వినియోగించుకోవడంపై హైకోర్టు తీవ్రంగా స్పందించింది. ఆ నిధులను విడుదల చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో సీసీఎల్ఏ కమి షనర్‌గా,ప్రస్తుతం ప్రభుత్వ ప్రధా న కార్యదర్శిగా ఉన్న సోమేష్ కుమార్‌పై వందలాది కోర్టు ధిక్క రణ కేసులు నమోదయ్యాయి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

### 19 వేల కేసులు?

కోర్టులంటే గౌరవం లేదు.. ప్రజలంటే లెక్క లేదు.. ఇదీ ప్రస్తుతం కేసీఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు. తేగేదాకా లాగడం, ఎంతవరకైనా తెగించి చివరికి కోర్టులతో తిట్లు తినడం ప్రభుత్వానికి ఓ అలవాటుగా మారిపోయింది. తెలంగాణలో ప్రభుత్వ అధికారులపై వేలాది కోర్టు ధిక్కరణ కేసులు ఉన్నాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఈ ఏడేళ్లలో ప్రభుత్వ అధికారులు ఎదుర్కొంటు న్న కోర్టు ధిక్కరణ కేసులు అక్షరాల 19 వేలు. ఇందులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ ఒక్కరిపైనే సుమారు 230 కోర్టు ధిక్కరణ కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వం చెప్పినట్లు విని.. వారు ఆ సమస్యల్లో చిక్కు కున్నారు. దీంతో నారుపోసిన వాడే నీరు పోయాలన్నట్లుగా..వాటిని పరిష్కరించేందు కే న్యాయవాదుల కోసం ప్రభుత్వం దొడ్డిదారి లో రూ. 58 కోట్లు కేటాయించింది.

## కూర్చున్న కొమ్మ నరుక్కోవద్దు..
# కోవర్టులకు వార్నింగ్



- కలిసి పని చేయాల్సిందే
- ఆధిపత్య పోరుకు ఛాన్సేలేదు

**హైదరాబాద్, తొలి వెలుగు :**

తెలంగాణ కాంగ్రెస్‌లో ఇంకా కోవర్టులు ఉన్నారని హాట్ డిస్కషన్ జరుగుతున్న వేళ.. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మరోసారి ఈ విషయంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కోవద్దు అని నేతలకు హితవు పలికారు.ఇంటిదొంగను ఈశ్వరుడు కూడా పట్టుకోలేడన్న రేవంత్ రెడ్డి.. పార్టీకి వ్యతిరేకంగా ఎవరు పని చేసినా కచ్చితంగా చర్యలు తీసుకోవాల్సిందేనని తేల్చి చెప్పారు. చివరకు అది తానైనా.. అదే వర్తిస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో కొంత మంది నేతలను కోవర్టులుగా మార్చుకుని, కేసీఆర్ రాజకీయ లబ్ధి పొందినతీరును ఇప్పటికే చూశామని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. బాధ్యతాయుతంగా పనులు చేస్తేనే గౌరవం పెరుగుతుందని.. అప్రమతంగా ఉండి పని చేయాలని విజ్ఞప్తి చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# గుంగుల స్పీడ్‌కు బ్రేక్



**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 04(తొలి వెలుగు):** హుజూరాబాద్ ఉప ఎన్నికలో ఎలాగైనా గెలవాలని ప్రయత్నిస్తున్న టీఆర్ఎస్‌కు ఝలక్ తగిలింది. ఈటల టార్గెట్‌గా అక్కడ చక్రం తిప్పుతున్న మంత్రి గంగుల కమలాకర్‌కు షాకిచ్చే వార్త ఒకటి బయట కొచ్చింది. గంగుల ఫ్యామిలీకి చెందిన గ్రానైట్ అక్రమరవాణా వెలుగు చూసింది. అనుమతికి మించి జరుగుతున్న గ్రానైట్ తరలింపుపై ఈడీ ఆగ్రహం వ్యక్తం చేసింది. 9 మైనింగ్ కంపెనీలకు నోటీసులు పంపింది. మైనింగ్ శాఖ నుంచి అనుమతులు పొందిన దానికన్నా ఎక్కువగా గ్రానైట్‌ను తరలిస్తున్నారని ఆరోపణలు ఉన్న నేపథ్యంలో.. అన్ని వివరాలు సేకరించిన ఈడీ తగిన చర్యలు తీసుకుంది. నోటీసులు అందుకున్న కంపెనీల్లో మంత్రి గంగుల కమలాకర్ ఫ్యామిలీకి చెందిన శ్వేతా ఏజెన్సీస్ కూడా ఉంది.ఆయా కంపెనీల నుంచి పెనాల్టీతో సహా సీనరేజ్ ఫీజు వసూలు చేయాలని ఆదేశాలు అందాయి. గ్రానైట్ తవ్వకాలపై వెల్లువలా వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఈడీ ఈ నోటీసులు జారీ చేసింది. గ్రానైట్? అక్రమ తరలింపుపై 2019లో ఎంపీ బండి సంజయ్ కేంద్ర మంత్రులకు ఫిర్యాదు చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# నేటి నుంచే దళిత బంధు!



- కేసీఆర్ సంచలన నిర్ణయం
- వాసాలమర్రిలో శ్రీకారం

తెలంగాణ సీఎం కేసీఆర్ సంచలన ప్రకటన చేశారు. హుజురాబాద్ నుంచే దళిత బంధు పథకానికి శ్రీకారం చుడతానని చెప్పిన ఆయన.. అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఓవైపు ఈనెల 16న దళిత బంధు పథకం ప్రారంభోత్సవం కోసం ఏర్పాట్లు చేస్తూనే.. వాసాలమర్రిలో అంతకు ముందే దళిత బంధును మొదలుపెట్టేందుకు నిర్ణయం తీసుకున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## తక్షణం తేల్చాల్సిందే

### సర్కారీ భూములపై హైకోర్ట్



**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 04(తొలి వెలుగు):** తెలంగాణలో ప్రభుత్వ భూముల ఆక్రమణల అంశంపై హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా సర్వే చేసి ప్రభుత్వ భూములను గుర్తించాలని ఆదేశించింది. చీఫ్ జస్టిస్ హిమ కోహ్లీ, జస్టిస్ విజయసేన్ రెడ్డి ధర్మాసనం ఈమేరకు ఉత్తర్వులు జారీ చేసింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ప్రమాణం ఎఫెక్ట్

### ఎమ్మెల్యే ధర్మారెడ్డిపై ఫిర్యాదు




**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 04(తొలి వెలుగు):** పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌లో ఫిర్యాదు చేసింది తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం. రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ టీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని అమ్మవారిపై ప్రమాణం చేయించారంటూ ఆరోపించింది. ఓట్ల కోసం ప్రజలకు డబ్బు ఆశ చూపించి, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యంచేస్తున్న ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాచాల యుగేందర్ గౌడ్ కమిషన్‌ను కోరారు.

# పిల్లల్లో కరోనా.. జస్ట్ ఆరు రోజులే!

- ముంచుకొస్తున్న థర్డ్ వేవ్ ముప్పు
- కానీ, అంత ప్రమాదం లేదు :నిపుణులు
- యూకే నిపుణుల అధ్యయనం
- పిల్లలకు వైరస్ సోకినా నార్మల్ గానే!
- కొద్దిమందిలోనే లాంగ్ కోవిడ్ లక్షణాలు





**హైదరాబాద్, ఆగస్టు 04(తొలి వెలుగు):**

మూడో దశ ముప్పు ముంచు కొస్తోంది. కరోనా కాటుకు ఈసారి పిల్లలే సమిధలు. వారికి వ్యాక్సిన్ కూడా లేదు.. దేవుడా.. నువ్వే కాపాడాలి అంటూ అతిగా కంగారు పడాల్సిన అవసరం లేదు. బిక్కుచిక్కి చచ్చిపోవాల్సిన అవసరం అంతకన్నా లేదు. అవును.. పిల్లలకు కరోనా అంత ప్రమాదకరమైనది కాదంటున్నారు వైద్య నిపుణులు. పెద్దవాళ్లు ఇబ్బంది పడ్డట్టు ఈ మహమ్మారి వారిని ముప్పుతిప్పలు పెట్టే అవకాశం అస్సలే లేదని భరోసానిస్తున్నారు. ఏదో ఆషామాషీగా కాదు.. వేలాది మందిపై జరిపిన సర్వే తర్వాతే ఈ విషయాన్ని వారు బయటపెట్టారు. వారి సర్వేలో తేలినఅత్యంతఊరటనిచ్చే విషయం ఏమిటంటే.. పిల్లల్లో ఆరు రోజులను మంచి కరోనా ప్రభావం ఉండబోదని తేల్చి చెబుతున్నారు. అతి తక్కువ మంది మాత్రమే లాంగ్ కోవిడ్ లక్షణాలను కలిగి ఉండొచ్చని స్పష్టం చేస్తున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వెంకయ్య అంతపనీ చేశారు

### ఆరుగురు ఎంపీల సస్పెన్షన్

**న్యూఢిల్లీ, తొలి వెలుగు**

రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్య నాయుడు ముందుగా హెచ్చరించిన ట్లుగానే కొందరు ఎంపీలను సస్పెండ్ చేశారు. వెల్‌లోకి దూసుకెళ్లిన ఆరు గురు టీఎంసీ ఎంపీలపై ఒకరోజు సస్పెన్షన్ వేటు వేశారు. ఉదయం నుంచి పెగాసస్‌పై చర్చకు విపక్షాలు పట్టుబడుతున్నా యి. వాయిదాలతోనే సభ నడుస్తోంది. సభ్యులు హుందాగా ప్రవర్తించాలని ఛైర్మన్ చెప్పినా వినకపోగా.. వెల్ లోకి దూసుకెళ్లి ప్లకార్డులతో నిరసన తెలిపారు.

https://tolivelugu.com/

## ఒక్కటి కాదు..
# మూడు సభలు
### హుజూరాబాద్ లెక్కే వేరు మరి



**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 04(తొలి వెలుగు):**

హుజూరాబాద్ ఉప ఎన్నిక టీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ఎంత టెన్షన్ పెడుతోందో చెప్పడానికి అతి పెద్ద ఉదాహరణ ఇది. దుబ్బాకలో ప్రజల దెబ్బ ఎలా ఉందో చూసిన ఆయన.. హుజూరాబాద్‌లో ఆ పరిస్థితి రాకూడదని చాలా కష్టపడుతున్నారు. ఎంతమంది నేతలని గ్రౌండ్‌లోకి దింపినా ఆయనకు నమ్మకం కుదురుతున్నట్టుగా లేదు. ట్రబుల్ షూటర్ హరీష్‌రావు కూడా దుబ్బాకలో ఉత్త చేతులతో తిరిగిరావడంతో.. ఈసారి ఆ అవకాశం ఇవ్వదలుచుకోలేదు. దీంతో తానే స్వయంగా రంగంలోకి దిగుతున్నారు కేసీఆర్.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# ఒకరిపై మరొకరు.. తుపాకీ గురి
### ఎల్‌వోసీని మించిన అసోం-మిజోరాం టెన్షన్

**న్యూఢిల్లీ, తొలి వెలుగు**





అసోం, మిజోరాం సరిహద్దుల్లో ఉద్రిక్తత ఇంకా కొనసాగుతూనే ఉంది. రెండు రాష్ట్రాల మధ్య వివాదాస్పదంగా మారిన ప్రాంతాల్లో ఒకటైన కులిచెరా వద్ద పరిస్థితి నివురుగప్పిన నిప్పులా మారింది. పరిస్థితులు సద్దుమణిగినట్టేనని కేంద్ర హోంశాఖ చెబుతున్నా... వాస్తవం మాత్రం మరోలా ఉంది. ఒక రాష్ట్రం పోలీసులు.. మరో రాష్ట్రం పోలీసులపైకి నిరంతరం తుపాకులు ఎక్కుపెట్టి పహారా కాస్తుండటం విస్తుపోయేలా చేస్తోంది. భారీ వర్షాలు కురుస్తున్నా.. అవుట్ పోస్టుల వద్దబురదలో నిలబడి మరీ వారు కాపలా కాస్తున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమి టంటే.. రెండురాష్ట్రాలకు చెందిన పోస్టులు మధ్య 50 మీటర్ల దూరం మాత్రమే ఉంది. నియంత్రణ రేఖ వద్ద భారత్, పాక్ బలగాలు ఎలా మోహరించి ఉంటాయో.. ఏక్షణమైనా యుద్ధానికి సిద్ధమే అన్నట్టుగా సన్నద్ధతను కలిగి ఉంటాయో.. సరిగ్గా అలాంటి దృశ్యాలే అక్కడ దర్శన మిస్తున్నాయి. ఐదు కిలోమీటర్ల మేర భూభాగంపై దాదాపు రెండేళ్లుగా ఇరు రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతోంది. కులిచెరా వద్ద 2009లో అసోం ప్రభుత్వం ఒక ప్రాథమిక పాఠశాలను నిర్మించింది. అయితే గతేడాది మిజోరం నుంచి వచ్చిన కొందరు వ్యక్తుల ఆ స్కూల్‌పై బాంబ్ వేసి కూల్చారు. ఆ స్థలం మిజోరంరాష్ట్రానికిచెందినదంటూ వాదించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

అక్రమ నిర్మాణాలపై
# హైకోర్టు ప్రశ్నలు

**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 04(తొలి వెలుగు):**

జీహెచ్ఎంసీ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై హైకోర్టులో విచారణ జరిగింది. కోర్టు స్టేలు ఎత్తివేయాలని జీహెచ్ఎంసీ ఎందుకు కోరడంలేదన్నన్యాయస్థానం.. అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడింది. ఒక్క జీహెచ్ఎంసీ పరిధిలోనే సుమారు లక్ష అక్రమ నిర్మాణాలున్నాయని.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నవాటిసంగతేంటనిప్రశ్నించింది. కాగితాల్లో నిబంధనలు బాగున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని వ్యాఖ్యానించింది హైకోర్టు. అక్రమ నిర్మాణాలపై తీసుకున్న చర్యలు నివేదించని జోనల్ కమిషనర్లపై అసహనం వ్యక్తం చేసింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# శ్రీనివాస్ రెడ్డికి 14 రోజుల రిమాండ్



**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 04(తొలి వెలుగు):**

అత్యాచారయత్నం కేసులో మరిపెడ ఎస్సై శ్రీనివాస్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కి తరలించారు. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన పోలీస్ అధికారే ఇలా చేయడంపై డిపార్ట్ మెంట్ సీరియస్ గా తీసుకుంది. అట్రాసిటీ కేసు నమోదు చేశారు.అత్యాచారయత్నం కింద కేసుపెట్టి 14 రోజుల పాటు రిమాండ్‌కు తరలించారు.చట్టానికి ఎవరూఅతీతులు కారని.. తప్పు చేస్తే ఎంతటివారికైనా శిక్ష తప్పదని ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు.

# బీసీ కమిషన్ మరింత ఆలస్యం!

**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 04(తొలి వెలుగు):**
హుజురాబాద్ ఉప ఎన్నికవేళ బీసీ కమిషన్ నియామకాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందని అధికార పార్టీ వర్గాల్లో జోరుగా ప్రచారం జరుగుతున్న వేళ.. హైకోర్టులో ప్రభుత్వం అందుకు విరుద్ధంగా స్పందించింది.రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్,సభ్యుల నియామక అంశంపై తాజాగా సీజే జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ విజయసేన్ రెడ్డి ధర్మాసనం విచారించింది. విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ బీసీ కమిషన్ చైర్మన్, సభ్యుల నియామకానికి మరో 4 వారాల సమయం కోరింది.అయితే మూడువారాల్లో నియమించి నోటిఫికేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను సెప్టెంబరు 25కి వాయిదా వేసింది. గతంలో ఇదే అంశంపై విచారణ జరగగా..ఆగస్టు 4లోగా బీసీ కమిషన్‌ను నియమించాలని హైకోర్టు తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వం కూడా బీసీ కమిషన్ చైర్మన్, సభ్యుల నియామకంపై కసరత్తు జరిపింది. కానీ అది కొలిక్కి రాలేదు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# మీ పవర్ కట్ చేస్తాం
### ఆర్ఎస్ ప్రవీణ్ వార్నింగ్

**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 04(తొలి వెలుగు):**



తెలంగాణలో సైలెంట్‌గా తన పని తాను చేసుకుపోతున్న మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.. మరోసారి టీఆర్ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ప్రభుత్వ రాజప్రసాదాలకు పవర్ కట్ చేసే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. తాను పాల్గొంటున్న సభల్లో.. మాట్లాడే సమయంలోనే కావాలనే పవర్ కట్ చేస్తున్నారని ఆరోపించారాయన. ట్విట్టర్ వేదికగా ఈ విమర్శలు చేశారు ప్రవీణ్ కుమార్

**– ప్రవీణ్ కుమార్ చేసిన ట్వీట్**

"ఇప్పటికి వరుసగా మూడు సభల్లో సరిగ్గా నా స్పీచ్ టైంలోనే పవర్ కట్ అయింది. నాతో మాట్లాడుతున్న వ్యక్తులపై నిఘా సంగతి ఇక చెప్పనక్కరలేదు. మా శ్రమను దోపిడి చేసి కట్టుకున్న మీ రాజప్రసాదాలకు తెలంగాణ ప్రజలు పవర్ కట్ చేసే రోజులు దగ్గర పడ్డాయి. దయచేసి గుర్తుంచుకోండి."

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# మురళీమోహన్‌కు ఊరట!

**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 04(తొలి వెలుగు):**
జయభేరి చైర్మన్మురళీమోహన్, ఆయన కుటుంబసభ్యులకు ఏపీ హైకోర్టులో ఊరట లభించింది. వారిపై ఎలాంటి చర్యలు చేపట్టవద్దని ఆదేశించింది. స్థలం తీసుకుని మోసగించారని మురళీమోహన్‌పై సీఐడీకి ఓ వ్యక్తి కంప్లయింట్ చేశాడు. ఆ ఫిర్యాదు మేరకు ఏపీ సీఐడీ కేసు నమోదు చేసి.. 41ఏ సెక్షన్‌కింద నోటీసు ఇచ్చి రేపు విచారణకు రావాలని పిలిచింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# నిధులు లేవు.. పనులు కావు
### సంక్షోభంలో తెలంగాణ స్థానిక సంస్థలు

**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 04(తొలి వెలుగు):**




తెలంగాణలోని స్థానిక సంస్థలు నిధులు లేక కుదేలవుతున్నాయి. బడ్జెట్‌లో దక్కాల్సిన వాటా ప్రకారం దక్కక సంక్షోభంలో కూరుకుపోతున్నాయి. అభివృద్ధి పడకేయడం అటుంచితే.. కనీసం సంస్థలో పనిచేసే ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని దీనస్థితిలో కొట్టుమిట్టాడుతున్నాయి. తాజాగా ఈ సమస్యను ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ రాష్ట్ర గవర్నర్ దృష్టికి తీసుకెళ్లింది. రాష్ట్రంలోని స్థానిక సంస్థలు నిధుల లేమితో సతమతమవుతున్నాయని.. రాష్ట్ర ఆర్థిక సంఘం ఇచ్చిన నివేదిక ప్రకారం నిధులను ఆయా సంస్థలకు విడుదల చేయాలని విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర, స్థానిక సంస్థల మధ్య నిధుల పంపకానికి సంబంధించి, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం గత అక్టోబర్‌లో తన నివేదికను ప్రభుత్వానికి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసిన ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ .. ఇంతవరకు ఆర్థిక సంఘం సిఫారసులను ప్రభుత్వం అమలుచేయడం లేదని ఆరోపించింది.. రాష్ట్ర బడ్జెట్‌లో 11% నిధులు రాష్ట్రాలకు బదిలీ చేయాలని ఆర్థిక సంఘం సూచించిదన్న ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్.. లక్షా డెబ్బై ఆరు వేల కోట్ల రాష్ట్ర బడ్జెట్‌లో సుమారుగా 20 వేల కోట్లు స్థానిక సంస్థలకు రావాలని, కాని అలా జరగడం లేదని తెలిపింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆగస్టు 15 వేడుకలకు స్పెషల్ గెస్ట్స్..!

**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 04(తొలి వెలుగు):**
ఈసారి ఆగస్టు 15 వేడుకులను ప్రత్యేకంగా జరుపుకోనున్నారు ప్రధాని మోడీ. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఒలింపిక్స్ కు వెళ్లిన భారత ఆటగాళ్లతో ఆయన భేటీ కానున్నారు. అందర్నీ ఎర్రకోటకు అతిథులుగా ఆహ్వానించనున్నారు. వారితో ప్రత్యేకంగా మోడీ భేటీ అవుతారని సమాచారం. ఒలింపిక్స్ కోసం 127 మంది అథ్లెట్లను టోక్యో పంపింది భారత్. వారందరినీ ఆగస్టు 15 నాడు ఢిల్లీ ఎర్రకోటలో జరిగే ఉత్సవాలకు ఆహ్వానించనున్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## టీఆర్ఎస్ కౌన్సిలర్
# రౌడీయిజం!
### మంత్రులు కళ్లప్పగించి చూస్తుండగానే!



**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 04(తొలి వెలుగు):**
నిరసన ప్రదర్శనలు చూస్తేనే.. టీఆర్ఎస్ నేతలకు కోపం నషాళానికి అంటుతోంది. కేసీఆర్ సర్కార్‌కు వ్యతిరేకంగా స్లోగన్ వినబడితే చాలు అస్సలు తట్టుకోలేకపోతున్నారు. స్వామి భక్తి చాటుకోవాలనే ఉత్సాహమో.. అధికారం తమ చేతిలోనే ఉందనే అహంకారమో కానీ.. సమయం సందర్భం లేకుండా బరితెగిస్తున్నారు. వీధి రౌడీల్లా ప్రవర్తిస్తున్నారు. తాజాగా మేడ్చల్‌లో మంత్రుల పర్యటన సందర్భంగా టీఆర్ఎస్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గణేష్ రౌడీయిజం ప్రదర్శించాడు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# విజేతకు ఘన స్వాగతం




**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 04(తొలి వెలుగు):**
టోక్యోఒలింపిక్స్‌లో కాంస్యం సాధించిన పీవీ సింధుకి హైదరాబాద్‌లో ఘనస్వాగతం లభించింది. శంషాబాద్ విమానాశ్రయంలో తెలంగాణ క్రీడల మంత్రి శ్రీనివాస్ గౌడ్ సహా పలువురు సింధుకు, ఆమె కోచ్ పార్క్ టేసంగ్ కు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. రెండు తెలుగు రాష్ట్రాలకు సింధు గొప్ప పేరు తీసుకువచ్చిందన్నారు శ్రీనివాస్ గౌడ్. వచ్చే ఒలింపిక్స్ లో తప్పకుండా స్వర్ణం సాధిస్తుందని జోస్యం చెప్పారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# హుజూరాబాద్‌లో కౌశిక్ రెడ్డి ముసలం!

**హైదరాబాద్ ప్రతినిధి, ఆగస్టు 04(తొలి వెలుగు):**
టీఆర్ఎస్‌లో అలా చేరగానే.. ఇలా కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం పట్ల హుజూరాబాద్ టీఆర్ఎస్ సీనియర్ నేతలు కుతకుతలాడిపోతున్నారు. వచ్చి 15 రోజులు కూడా కాకముందే.. అధినేత ఆయన్ను అంతలా గౌరవించడం, సముచిత స్థానం కల్పించడం చాలా మందికి నచ్చడం లేదు. దీంతో కౌశిక్ రెడ్డి పేరెత్తితేనే ఒకింత అసహనానికి లోనవుతున్నట్టుగా తెలుస్తోంది. కేసీఆర్ ఏ లెక్క ప్రకారం ఎమ్మెల్సీ పదవి ఇచ్చినా సరే.. తాము మాత్రం ఆయన్ను నెత్తిన పెట్టుకోవద్దని అందరికందరూ ఓ ఒప్పందానికి వచ్చినట్టుగా తెలుస్తోంది. ఈ మేరకు హుజూరాబాద్ నియోజక వర్గానికే చెందిన సీనియర్ నాయకుడి ఇంట్లో ఆయా నేతలంతా రహస్య సమావేశం నిర్వహించారని.. అధిష్టానం నిర్ణయం పట్ల నిరసన వ్యక్తం చేసినట్టుగా సమాచారం.




**పూర్తి కథనం..** https://tolivelugu.com/